E-KABURU E-PAPER

# ఈ-కబురు

@ekaburu.com

ఎల్లప్పుడూ విశ్వసనీయ సమాచారం

08-04-2025 మంగళవారం | పేజీలు–6 | హైదరాబాద్ | ekaburu.com



కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంపై హైకోర్టులో ప్రభుత్వం పిటిషన్

2లో

# దొంగలు బాబోయ్... నీటి దొంగలు...



- భూగర్భ జలాలను కొల్లగొడుతున్న నీటి వ్యాపారులు
- తరుగుతున్న భూగర్భ జలాలు ఎండుతున్న బోర్లు
- సిరులు కురిపిస్తున్న అక్రమ నీటి వ్యాపారం

**ఈ-కబురు, శేరిలింగంపల్లి :**

"నగర శివారు పరిధిలో నేరం చేస్తున్నది కొందరైతే, ఫలితం అనుభవిస్తుంది సామాన్య ప్రజలు... కొందరు బోర్లు వేసి భూగర్భ జలాలను కొల్లగొడుతుంటే మరికొందరి ఇళ్లలో బోర్లు ఎండిపోయి దాహార్తితో అలమటిస్తున్నారు... శివారు పరిధిలోని ప్రాంతాల్లో మంచినీటి దొంగలు భారీ మోటార్లు బిగించి 24 గంటల పాటు యదేచ్ఛగా నీటిని తోడుతుండడంతో సమీప కాలనీల్లోని ఇళ్ల ప్రజలు బోర్లు ఎండిపోయి నరకం అనుభవిస్తున్నారు. చూసేందుకు మంచినీటి వ్యాపారమైనా అక్రమార్కులకు మాత్రం సిరులు కురిపిస్తుంది. చట్ట ప్రకారం అనుమతి లేకుండా బోర్లు వేసినా, ఆబోరు నీటిని అమ్ముకున్నా నేరం. కానీ ప్రభుత్వం రూపొందించిన వాల్టా చట్టం సక్రమంగా అమలు కాకపోవడం ప్రజల పాలిట శాపంగా మారుతుంది."

నగర శివారు పరిధిలో వర్షాభావ పరిస్థితుల కారణంగా భూగర్భ జలాలు అడుగంటిపోతున్నాయి. కొన్ని ప్రాంతాల్లో ఎంత లోతుగా బోర్లు వేసినా చుక్క నీరు రాని పరిస్థితి నెలకొంది. ఇదే అదునుగా ప్రజల మంచినీటి కష్టాలే పెట్టుబడిగా అక్రమ నీటి వ్యాపారం జోరందుకుంటుంది. కొందరు అక్రమార్కులు చాప కింద

తరువాయి 3లో

# హెచ్‌సీయూ విద్యార్థులపై కేసులు ఉపసంహరించిన ప్రభుత్వం



- విద్యార్థులకు ఊరట: ప్రభుత్వ ఆదేశాలు అమల్లో
- సుప్రీం కోర్టు జోక్యం: కంచ గచ్చిబౌలి భూములపై ఆదేశాలు
- కేసుల ఉపసంహరణపై తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం
- కంచ గచ్చిబౌలి భూముల సమస్య కారణంగా విద్యార్థుల ఆందోళన
- మంత్రుల కమిటీ సమావేశంలో విద్యార్థులపై
- కేసులు ఉపసంహరించాల్సిన నిర్ణయం

**ఈ కబురు,హైదరాబాద్:**

హెచ్‌సీయూవిద్యార్థులపై నమోదు చేసిన కేసులకు సంబంధించి తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. హెచ్ సీయూ విద్యార్థులపై నమోదు చేసిన కేసులను ఉపసంహరించుకున్నట్లు తెలిపింది. ఈ మేరకు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క కీలక ఆదేశాలు జారీ చేశారు. విద్యార్థులపై ఏ కేసులు అయితే నమోదయ్యాయో వాటిని ఎత్తివేస్తున్నట్లు ప్రకటించారు. కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారానికి సంబంధించి తెలంగాణ ప్రభుత్వంపై హెచ్ సీయూ విద్యార్థులు తిరుగుబాటు జెండా ఎగురవేశారు. కంచ భూముల్ని అభివృద్ధి పేరుతో విక్రయిస్తే ఊరుకోబోమంటూ తెలంగాణ సర్కారును హెచ్చరించారు. ఈ నేపథ్యంలోనే దానికి సంబంధించి అక్కడ ప్రభుత్వం

తరువాయి 3లో



రెండు లక్షల మంది ఏఐ ఇంజినీర్లను తయారు చేయాలన్నదే లక్ష్యం: మంత్రి శ్రీధర్‌బాబు

2లో



ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రభాకర్‌రావే కీలకం: పోలీసులు

2లో



నీట్‌ను ఎందుకు రద్దు చేయలేదు?.. సుప్రీం కోర్టుకు దీదీ సూటి ప్రశ్న



దేశవ్యాప్తంగా రూ.50 పెరిగిన వంట గ్యాస్ ధరలు

4లో



## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కలిసిన చెన్నైలోని సింగపూర్ కాన్సుల్ జనరల్

**ఈ-కబురు,హైదరాబాద్:**

చెన్నైలోని సింగపూర్ కాన్సూల్ జనరల్ ఎడ్గర్ పాంగ్ గారి నేతృత్వంలోని ప్రతినిధి బృందం ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి గారితో మర్యాద పూర్వకంగా భేటీ అయ్యింది. ఈ సమావేశం జూబ్లీహిల్స్ నివాసంలో నిర్వహించబడింది.ఈ భేటీలో ఎడ్గర్ పాంగ్ గారితో పాటు, కాన్సూల్ (పొలిటికల్) వైష్ణవి వాసుదేవన్ గారు, ఫస్ట్ సెక్రటరీ (ఎకానమిక్) వివేక్ రఘు రామన్ గారు, ఎంటర్ ప్రైజ్ సింగపూర్ రీజినల్ డైరెక్టర్ (ఇండియా - సౌత్) డేనిస్ టామ్ గారు, రాష్ట్ర పరిశ్రమలు, ఐటీ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేశ్ రంజన్ గారు, హైదరాబాద్ రీజినల్ పాస్ పోర్ట్ అధికారిణి జొన్నలగడ్డ స్నేహజ గారు మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు

## తెలంగాణ ఆర్టీసీ జేఏసీ షాకింగ్ న్యూస్.. ఆ రోజు నుంచి బస్సులు బంద్..

**ఈ కబురు:**

తెలంగాణ ఆర్టీసీ జేఏసీ కీలక ప్రకటన చేసింది. టీజీఎస్ఆర్టీసీలో సమ్మె సైరన్ మోగనుంది. ఆర్టీసీ ప్రత్యక్ష సమ్మెకు శంఖం పూరించింది. మే 6 అర్ధరాత్రి నుంచి ఆర్టీసీ సమ్మె ఉంటుందని ఆర్టీసీ జేఏసీ కీలక ప్రకటన విడుదల చేసింది. ఈ మేరకు ఆర్టీసీ ఎండీ సజ్జనార్, లేబర్ కమిషనర్‌కు సమ్మె నోటీసులు జారీ చేశారు. కాంగ్రెస్ మేనిఫెస్టోలో పెట్టిన అంశాలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఇప్పటి వరకు ఆర్టీసీ ఉద్యోగులకు జీతాలు ఇవ్వలేదని నోటీసుల్లో పేర్కొన్నారు.



వరకు ఎలాంటి స్పందన లేకపోవడంతో సమ్మె నిర్వహించేందుకే టీజీఎస్ఆర్టీసీ జేఏసీ రెడీ అయ్యింది. ఈ మేరకు

2లో

# ట్రంప్ సుంకాల ప్రభావం పై ఆసక్తికర వ్యాఖ్యలు



- అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రతీకార సుంకాలపై స్పందన
- చమురు ధరలు తగ్గినప్పటికీ, ద్రవ్యోల్బణం పెరగడం అసంబద్ధం: ట్రంప్
  చైనా పై ట్రంప్ తీవ్ర విమర్శలు: సుంకాల విధానాలు దుర్వినియోగం
- చమురుధరలు తగ్గాయిగా..: ట్రంప్

**ప్రతీకార సుంకాల ఫలితంగా ఆర్థిక మాంద్యం ఏర్పడుతుందంటూ నిపుణులు హెచ్చరిస్తున్న వేళ.. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్పందించారు.**

**ఈ కబురు:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రపంచ దేశాలపై విధించిన ప్రతీకార సుంకాల ప్రభావంతో వాణిజ్య యుద్ధ ఆందోళనలు మొదలయ్యాయి. టారిఫ్‌ల దెబ్బకు ప్రపంచవ్యాప్తంగా స్టాక్ మార్కెట్ సూచీలు కుప్పకూలాయి. ఈ నేపథ్యంలోనే మాంద్యం భయాలు నెలకొన్నాయి. దీంతో చమురు ధరలూ భారీగా పతనమయ్యాయి. మరోవైపు, ట్రంప్ సుంకాల పెంపు వల్ల ప్రపంచవ్యాప్తంగా అన్ని వస్తువులపై ధరలు పెరిగి ఆర్థిక మాంద్యానికి దారి తీస్తుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఈ క్రమంలోనే తాజాగా స్పందించిన ట్రంప్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.

సామాజిక మాధ్యమం 'ట్రూత్' వేదికగా ట్రంప్ స్పందించారు. అంతర్జాతీయంగా చమురు ధరలు తగ్గినప్పుడు.. ఇంకెక్కడ ద్రవ్యోల్బణమంటూ వ్యాఖ్యానించారు. ''గతంలో పోలిస్తే ప్రస్తుతం సుంకాల కారణంగా చమురు ధరలు తగ్గాయి. వడ్డీ రేట్లు, ఆహార పదార్థాల రేట్లు తగ్గాయి. అలాంటప్పుడు ద్రవ్యోల్బణం పెరుగుతుంది అనడం తప్పు. అలాంటిది ఏమీ లేదు. అమెరికా నుంచి బయటకు వెళ్లిన బిలియన్ డాలర్ల సొమ్ము టారిఫ్‌ల ద్వారా కొన్ని రోజులుగా వెనక్కి తిరిగి వస్తోంది'' అని ట్రంప్ పేర్కొన్నారు.

**2030 నాటికి ఏఐకి మానవ తెలివితేటలు.. మానవాళికి ముప్పు : గూగుల్ అంచనా**

చైనా సుంకాలను దుర్వినియోగం చేస్తున్న అతి పెద్ద దేశంగా ట్రంప్ అభివర్ణించారు. ''చైనా మాపై అధికంగా సుంకాలు విధించింది. దశాబ్దాలుగా మా నుంచి లబ్ధి పొందుతూనే ఉంది. మా గత పాలకుల కారణంగానే ఇదంతా జరిగింది. అలాగే కొనసాగితే ఇంకా నష్టపోయేవాళ్లం. ప్రతీకారంగా టారిఫ్‌లు ఇలా విధించకూడదంటూ నేను చేసిన హెచ్చరికలను నిర్లక్ష్యం చేసింది. కానీ, మరోసారి అలా జరగనివ్వం. ఇప్పుడు 34 శాతం సుంకాలు విధించింది. ఈ పరిణామాలతో ప్రస్తుతం స్టాక్ మార్కెట్ కుప్పకూలింది. అమెరికాను మరింత గొప్పగా మారుస్తాం'' అని ట్రంప్ అన్నారు.

## తెలంగాణలో ఏడుగురు కొత్త ఎమ్మెల్సీల ప్రమాణ స్వీకారం



**ఈ కబురు:**

హైదరాబాద్‌లోని శాసన మండలిలో ఏప్రిల్ 7న ఏడుగురు ఎమ్మెల్సీలు ప్రమాణ స్వీకారం చేశారు. ఎమ్మెల్యే కోటాలో ఎన్నికైన నలుగురు ఎమ్మెల్సీలతో మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేయించారు.

కాంగ్రెస్ నేతలు విజయశాంతి, అద్దంకి దయాకర్, శంకర్ నాయక్, సీపీఐ నుంచి ఎన్నికైన నెల్లికంటి సత్యం ప్రమాణం చేశారు. వీరితో పాటు పట్టభద్రుల,టీచర్ ఎమ్మెల్సీలు అంజిరెడ్డి, కొమురయ్య, శ్రీపాల్ రెడ్డిలు కూడా ప్రమాణం స్వీకారం చేశారు. బీఆర్ఎస్ ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్ మరో రోజు ప్రమాణం చేయనున్నారు.

ఈ కార్యక్రమానికి మంత్రులు శ్రీధర్ బాబు, ఉత్తమ్ కుమార్, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, బీజేపీ నుంచి కిషన్ రెడ్డి, ఎంపీ రఘునందన్ రావు, లక్ష్మణ్ హాజరయ్యారు.

3లో



## 10 సెకన్లలో రూ. 20లక్షల కోట్లు ఉఫ్.. మార్కెట్లకు ఎందుకింత 'బ్లడ్‌బాత్'..?

**స్టాక్ మార్కెట్లు భారీ నష్టాల్లో కొనసాగుతున్నాయి. కేవలం 10 సెకన్లలోనే మదుపర్ల సంపద రూ.20లక్షల కోట్ల మేర ఆవిరైంది. మరి దీనికి కారణాలేంటీ?**

**ఈ కబురు,ముంబయి:**

ట్రంప్ టారిఫ్ బాంబ్‌తో నెలకొన్న మాంద్యం భయాలు.. ప్రపంచ వాణిజ్యయుద్ధ ఆందోళనలు భారత స్టాక్ మార్కెట్ల ను ముంచేశాయి. కనివినీ ఎరుగని రీతిలో దేశీయ సూచీలు కుప్పకూలాయి. కేవలం 10 సెకన్ల వ్యవధిలోనే మదుపర్ల సంపద ఏకంగా రూ.

4లో

# 'కంచ' పోరు ఆగదు

**హెచ్‌సీయూ విద్యార్థుల పోరాటంపై ప్రభుత్వం అపవాదులు వర్సిటీ తరలింపు, ఎకో పార్క్ అంటూ కుయుక్తులు బహిరంగ లేఖలో కేటీఆర్**



**ఈ కబురు, హైదరాబాద్:**

కంచ గచ్చిబౌలిలోని 400 ఎకరాల అడవిని శాశ్వతంగా కాపాడుకునేందుకు హెచ్‌సీయూ విద్యార్థులు చేస్తున్న అపూర్వ పోరాటంపై ప్రభుత్వం అపవాదులు వేస్తూ, బెదిరింపులకు దిగుతోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. విద్యార్థులు నిస్వార్థంగా, ఉదాత్త లక్ష్యాలతో చేపట్టిన ఈ ఆందోళన అద్భుతమని ప్రశంసించారు. పర్యావరణ పరిరక్షణ కోసం విద్యార్థులు చేస్తున్న పోరాటానికి కలిసి వచ్చిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు.

ఈ మేరకు విద్యార్థులు, పర్యావరణ కార్యకర్తలు, ప్రజలకు ఆయన బహిరంగ లేఖ రాశారు. ప్రభుత్వం రియల్ ఎస్టేట్ దళారిలా ఆర్థిక ప్రయోజనాల కోసం ఆలోచించకుండా, భవిష్యత్ కోసం కంచ గచ్చిబౌలి స్థలం వేలాన్ని విరమించుకోవాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. ప్రభుత్వం ప్రజల దృష్టిమరల్చేందుకు ఎకో పార్క్

తరువాయి 3లో

## తెలంగాణ ఆర్టీసీ జేఏసీ షాకింగ్ న్యూస్.. ఆ రోజు నుంచి బస్సులు బంద్..

**మొదటి పేజీ తరువాయి**

ఈ రోజు లేబర్ ఆఫీసులో సమావేశం అయిన నేతలు.. మే 6 అర్ధరాత్రి నుంచి సమ్మె చేసేందుకు తేదీని కూడా నిర్ణయించారు.
ఆర్టీసీ కార్మికుల సమస్యలను పరిష్కరించకుంటే ఎంత వరకు అయినా వెళ్తామని వారు హెచ్చరించారు. కాగా తమ సమ్మెకు మహిళాసంఘాలు, ప్రజాసంఘాలు, అన్ని యూనియన్లు కలిసి రావాలని తెలంగాణ ఆర్టీసీ జేఏసీ నాయకులు కోరారు.




## రెండు లక్షల మంది ఏఐ ఇంజినీర్లను తయారు చేయాలన్నదే లక్ష్యం : మంత్రి శ్రీధర్‌బాబు

**తెలంగాణ నుంచి రెండు లక్షల మంది ఏఐ ఇంజినీర్లను తయారు చేయాలన్నదే తమ ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు అన్నారు.**

**ఈ కబురు,హైదరాబాద్:**
తెలంగాణ నుంచి రెండు లక్షల మంది ఏఐ ఇంజినీర్లను తయారు చేయాలన్నదే తమ ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. కాన్సులేట్ జనరల్ ఆఫ్ సింగపూర్ ఎడ్గర్ పాంగ్ నేతృత్వంలో ఆ దేశ ప్రతినిధులు సోమవారం సచివాలయంలో మంత్రి శ్రీధర్ బాబును మర్యాదపూర్వకంగా కలిశారు. 'ఎమర్జింగ్ టెక్నాలజీస్'కు హబ్‌గా తెలంగాణను మార్చేందుకు తీసుకుంటున్న చర్యలను ఈ సందర్భంగా శ్రీధర్ బాబు వారికి వివరించారు. ఈ రంగంలో ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకునేలా తెలంగాణ యువతను తీర్చిదిద్దుతామన్నారు. అంతర్జాతీయ ప్రమాణాలతో నెలకొల్పుతున్న ఫ్యూచర్ సిటీ, యంగ్ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ గురించి వివరించారు.

''ఫ్యూచర్ సిటీలో భాగస్వామ్యమయ్యేందుకు అనేక అంతర్జాతీయ సంస్థలు ముందుకొచ్చాయి. గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ల (జీసీసీ)కు హబ్‌గా హైదరాబాద్ మారుతుంది. ఏడాది వ్యవధిలోనే ఐటీ, హాస్పిటాలిటీ, ఇతర రంగాలకు చెందిన 70 జీసీసీలు ప్రారంభమయ్యాయి. రాష్ట్రంలో పారిశ్రామికాభివృద్ధికి అన్ని చర్యలు తీసుకుంటున్నాం. పరిశ్రమల ఏర్పాటును ఒక్క హైదరాబాద్‌కే పరిమితం చేయకుండా.. వరంగల్, కరీంనగర్ లాంటి నగరాలకు విస్తరించేలా పారిశ్రామికవేత్తలను ప్రోత్సహిస్తున్నాం'' అని శ్రీధర్‌బాబు వివరించారు. టెక్నాలజీ, స్కిల్ డెవలప్‌మెంట్, ఇతర అంశాల్లో సింగపూర్ ప్రభుత్వంతో కలిసి పనిచేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు.



## సరిహద్దు భద్రతకు.. ఎలక్ట్రానిక్ నిఘా వ్యవస్థ: అమిత్ షా

**దేశ సరిహద్దుల్లో భద్రతను మరింత పటిష్ఠం చేసేందుకు ఎలక్ట్రానిక్ నిఘా వ్యవస్థను మోహరిస్తున్నట్లు కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా వెల్లడించారు.**

**ఈ కబురు ,శ్రీనగర్:**
దేశ సరిహద్దుల్లో చొరబాట్లను నివారించేందుకు కేంద్రం పకడ్బందీ చర్యలు తీసుకుంటోంది. ఈ క్రమంలోనే సరిహద్దుల్లో భద్రతను మరింత పటిష్ఠం చేసేందుకు ఎలక్ట్రానిక్ నిఘా వ్యవస్థను మోహరిస్తున్నట్లు కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా వెల్లడించారు. ఉగ్రవాదుల చొరబాట్లకు అడ్డుకట్ట వేసేందుకు, భూగర్భ సొరంగాలను గుర్తించి ధ్వంసం చేసేందుకు సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగిస్తామని తెలిపారు. జమ్మూకశ్మీర్ హీరానగర్ సెక్టార్‌లోని బీఎస్ఎఫ్ బోర్డర్ ఔట్‌పోస్ట్ 'వినయ్'ను సందర్శించిన కేంద్రమంత్రి.. సిబ్బందిని ఉద్దేశించి ప్రసంగించారు.

''సరిహద్దుల్లో భద్రతను కట్టుదిట్టం చేసేందుకు రెండు నమూనాల ఎలక్ట్రానిక్ నిఘా వ్యవస్థలను అభివృద్ధి చేశాం. వాటి ఏర్పాటు అనంతరం సమాచార సేకరణ, శత్రువుల ఆగడాలకు వేగంగా అడ్డుకట్ట వేయడం సులభతరం అవుతుంది. సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి చొరబాట్లు, సొరంగాలను గుర్తించేందుకు అనేక పరీక్షలు నిర్వహించాం. కొన్ని సంవత్సరాల్లో భారత్ పాకిస్థాన్, భారత్ బంగ్లాదేశ్ సరిహద్దులు పూర్తిస్థాయిలో సాంకేతికత నిఘాలో ఉంటాయి'' అని అమిత్ షా తెలిపారు. భద్రతకు సంబంధించి 26కు పైగా ప్రాజెక్టులు ప్రస్తుతం పరీక్ష దశలో ఉన్నాయని, వాటిలో యాంటీడ్రోన్ టెక్నాలజీ కూడా ఉందని చెప్పారు. వచ్చే మార్చి కల్లా సానుకూల ఫలితాలు సాధిస్తామని విశ్వాసం వ్యక్తం చేశారు.

**మున్ముందు ఏం జరుగుతుందో ఆ దేవుడికే తెలియాలి: శశిథరూర్**
పర్యటనలో భాగంగా కఠువా జిల్లాలో 2019లో అమరుడైన బీఎస్ఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ వినయ్ ప్రసాద్‌కు అమిత్ షా నివాళులర్పించారు. బీఎస్ఎఫ్ సిబ్బంది త్యాగాలు, శౌర్య పరాక్రమాలను ప్రశంసించారు. ''దేశ భద్రత విషయానికి వస్తే బీఎస్ఎఫ్‌కు ఘన చరిత్ర ఉంది. విపత్కర వాతావరణ పరిస్థితులు, భౌగోళిక సవాళ్లను ఎదుర్కొంటూ అనుక్షణం అప్రమత్తంగా ఉంటూ విధులు నిర్వహిస్తారు. భద్రతా బలగాలు, వారి కుటుంబ సభ్యుల సంక్షేమానికి కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉంది'' అని పేర్కొన్నారు. ఈ క్రమంలోనే స్థానికంగా రూ.47 కోట్లతో నిర్మించిన మౌలిక సదుపాయాలను ప్రారంభించారు.

# కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంపై హైకోర్టులో ప్రభుత్వం పిటిషన్

**కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంపై తెలంగాణ ప్రభుత్వం హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది.**
**కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంపై హైకోర్టులో ప్రభుత్వం పిటిషన్**
**కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంపై తెలంగాణ ప్రభుత్వం హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది.**

**ఈ కబురు,హైదరాబాద్:**
కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంపై తెలంగాణ ప్రభుత్వం హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. కృత్రిమమేధ సాయంతో నకిలీ వీడియోలు సృష్టించి ప్రచారం చేశారని పిటిషన్‌లో పేర్కొంది. ప్రభుత్వం తరఫున సుప్రీంకోర్టు న్యాయవాది మేనక గురుస్వామి వాదనలు వినిపించారు.

మొత్తం 400 ఎకరాలకు సంబంధించిన నకిలీ వీడియోలు, ఆడియో క్లిప్పింగ్స్ తయారు చేశారని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. భూమిని చదును చేసే క్రమంలో బుల్డోజర్లను చూసి జింకలు, నెమళ్లు పారిపోతున్నట్లు నకిలీ వీడియోలు సృష్టించారని పిటిషన్‌లో పేర్కొంది. నకిలీ వీడియోలు సృష్టించిన వారిపై తగిన చర్యలు తీసుకునేలా ఆదేశించాలని ప్రభుత్వం న్యాయస్థానాన్ని కోరింది. పిటిషన్‌పై ఏప్రిల్ 24న వాదనలు వింటామని హైకోర్టు వెల్లడించింది.,హైదరాబాద్: కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంపై తెలంగాణ ప్రభుత్వం హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. కృత్రిమమేధ సాయంతో నకిలీ వీడియోలు సృష్టించి ప్రచారం చేశారని పిటిషన్‌లో పేర్కొంది. ప్రభుత్వం తరపున సుప్రీంకోర్టు న్యాయవాది మేనక గురుస్వామి వాదనలు వినిపించారు.

మొత్తం 400 ఎకరాలకు సంబంధించిన నకిలీ వీడియోలు, ఆడియో క్లిప్పింగ్స్ తయారు చేశారని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. భూమిని చదును చేసే క్రమంలో బుల్డోజర్లను చూసి జింకలు, నెమళ్లు పారిపోతున్నట్లు నకిలీ వీడియోలు సృష్టించారని పిటిషన్‌లో పేర్కొంది. నకిలీ వీడియోలు సృష్టించిన వారిపై తగిన చర్యలు తీసుకునేలా ఆదేశించాలని ప్రభుత్వం న్యాయస్థానాన్ని కోరింది. పిటిషన్‌పై ఏప్రిల్ 24న వాదనలు వింటామని హైకోర్టు వెల్లడించింది.



# నీట్‌ను ఎందుకు రద్దు చేయలేదు?.. సుప్రీం కోర్టుకు దీదీ సూటి ప్రశ్న

**"మా గుండె బండరాయేం కాదు. ఈ నిర్ణయాన్ని మేం అంగీకరిస్తున్నామని మీరు భావించొద్దు. ఇలా మాట్లాడుతున్నందుకు నేను జైలుకు వెళ్లాల్సి వస్తుందని నాకు తెలుసు. కానీ అదేం పట్టించుకోను. కొందరు చేసిన తప్పలకు మీ జీవితాలను బలికానివ్వం. నాలో ఊపిరి ఉన్నంత వరకు మిమ్మల్ని రోడ్డున పడనివ్వను" అంటూ పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ భావోద్వేగంగా ప్రసంగించారు.**



**ఈ కబురు,కోల్‌కతా:**
**సుప్రీం కోర్టు తీర్పుతో ఉద్యోగాలు పోగొట్టుకున్న ఉపాధ్యాయులతో సోమవారం నేతాజీ ఇండోర్ స్టేడియంలో మమతా బెనర్జీ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా నీట్ ప్రవేశ పరీక్ష మీద సర్వోన్నత న్యాయస్థానం గతంలో ఇచ్చిన తీర్పుపై ఆమె ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. "విద్యా వ్యవస్థను ఉల్లంఘించే హక్కు ఎవరికీ లేదు. ఒకవేళ అలా ఉంటే ఎవరికి ఉంటుంది? ఎవరికి ఉండదు? అనే విషయంపై సుప్రీం కోర్టు స్పష్టత ఇవ్వాలి. బీజేపీ పాలిత మధ్యప్రదేశ్‌లో వ్యాపం కేసులో పలువురి ప్రాణం పోయింది. వాళ్లకు ఇప్పటిదాకా న్యాయం జరగలేదు.**

- .. నీట్ ప్రవేశ పరీక్షపైనా ఎన్నో ఆరోపణలు వచ్చాయి. కానీ ఆ పరీక్షను సుప్రీం కోర్టు రద్దు చేయలేదు. అలాంటప్పుడు బెంగాల్‌నే లక్ష్యంగా చేసుకోవడం ఎందుకు?. ఇక్కడి మేధస్సును భయపెట్టాలనుకుంటున్నారా? దీనికి సమాధానం కావాలి'' అని మమత అన్నారు.
- ఈ విషయాలపై సుప్రీం కోర్టు ఒక స్పష్టత ఇస్తే.. మేం రుణపడి ఉంటాం. ఒకవేళ ఇవ్వకుంటే.. మీకు అండగా ఎలా నిలబడాలో మేం దారి కనిపెడతాం. రెండు నెలలుగా మీరు ఇబ్బంది పడుతున్నారని తెలుసు. అలాగని మిమ్మల్ని 20 ఏళ్లు బాధపెట్టే ఉద్దేశం మాకు లేదు. ఈ రెండు నెలలకు కూడా మీకు పరిహారం చెల్లిస్తాం.
- మూడు నెలల్లో నియామక ప్రక్రియ తిరిగి చేపట్టాలని సుప్రీం కోర్టు తీర్పు ఇచ్చింది. కోర్టు ఆదేశాలకు మేం కట్టుబడి ఉన్నాం. కానీ, ఈ వ్యవహారంపై స్పష్టత కోరాం. ఆ స్పష్టత రాగానే తీర్పుపై రివ్యూ పిటిషన్ కూడా వేస్తాం. మీకింకా ఉద్యోగాల నుంచి తొలగించినట్లు లేఖలు రాలేదు. కాబట్టి మీ పని మీరు చేసుకోండి. మీ ఉద్యోగాలకు మాది భరోసా. నా శరీరంలో ఊపిరి ఉన్నంత వరకు రోడ్డున పడే దుస్థితి మీకు రానివ్వను అని అన్నారామె. అంతకు ముందు.. సుప్రీం కోర్టు తీర్పుకు ప్రభుత్వ పరంగా కట్టుబడి ఉంటామన్న ఆమె, వ్యక్తిగతంగా మాత్రం అంగీకరించబోనంటూ వ్యాఖ్యానించిన సంగతి తెలిసిందే.
- ఇదే సమయంలో.. విపక్ష బీజేపీ, సీపీఎంల పైనా ఆమె విరుచుకుపడ్డారు. ఇది తమ ప్రభుత్వంపై దాడేనని అంటున్నారామె. నన్ను టార్గెట్ చేసి.. ఇబ్బంది పెట్టాలనే ఉద్దేశంతో టీచర్ల ఉద్యోగాలను లాక్కోవాలని చూడకండి. గాయపడిన పులి మరింత ప్రమాదకరమైంది. గుర్తుంచుకోండి అని విపక్షాలకు హెచ్చరిక జారీ చేశారు.
- అంతకు ముందు కోర్టు తీర్పులతో ఉద్యోగాలు కోల్పోయిన టీచర్లు మాట్లాడుతూ.. తాము రివ్యూ పిటిషన్ వేయబోతున్నామని, ఈ విషయంలో బెంగాల్ ప్రభుత్వం.. స్కూల్ సర్వీస్ కమిషన్ తమతో కలిసి రావాలని కోరారు.
- 2016లో జరిగిన 25 వేల టీచర్లు, నాన్ టీచింగ్ స్టాఫ్ నియామకాల్లో అక్రమాలు జరిగినట్లు గతంలో కొందరు కోర్టును ఆశ్రయించారు. దీనిపై విచారణ చేపట్టిన కలకత్తా హైకోర్టు ఈ నియామకాలను రద్దు చేసింది. దీన్ని సవాల్ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం సర్వోన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించింది. ఈక్రమంలో విచారణ చేపట్టిన సుప్రీంకోర్టు.. హైకోర్టు తీర్పుపై జోక్యం చేసుకునేందుకు సరైన కారణాలు లేవని పేర్కొంది. కలకత్తా హైకోర్టు తీర్పును సమర్థిస్తూ ఏప్రిల్ 3వ తేదీన మూడు నెలల్లో కొత్తగా టీచర్ల నియామకాలు చేపట్టాలని ఆదేశాలు జారీ చేసింది.
- ''ఈ నియామకాల ప్రక్రియ మొత్తం మోసపూరితంగా జరిగినట్లు స్పష్టమవుతోంది. తిరిగి సరిదిద్దుకోలేని కళంకం ఇది. ఎలాంటి మోసానికి పాల్పడకుండా ఎంపికైన అభ్యర్థులు కూడా బాధపడాల్సి వస్తోంది. ఈ విషయంలో హైకోర్టు తీర్పు విషయంలో ఎలాంటి జోక్యం చేసుకోబోం''
- :చీఫ్ జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ సంజయ్ ఖన్నా నేతృత్వంలోని బెంచ్ తీర్పు
- అయితే సుప్రీం కోర్టు వ్యాఖ్యలను ప్రస్తావిస్తూ ''కొందరి కారణంగా.. అంతమందిని శిక్షిం

# ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రభాకర్‌రావే కీలకం: పోలీసులు

**ఫోన్ ట్యాపింగ్ కేసులో నిందితుడిగా ఉన్న మాజీ పోలీసు అధికారి ప్రభాకర్‌రావు ముందస్తు బెయిల్ పిటిషన్‌పై పోలీసులు కౌంటర్ దాఖలు చేశారు.**

**ఈ కబురు,హైదరాబాద్:**
ఫోన్ ట్యాపింగ్ కేసులో నిందితుడిగా ఉన్న మాజీ పోలీసు అధికారి ప్రభాకర్‌రావు ముందస్తు బెయిల్ పిటిషన్‌పై పోలీసులు కౌంటర్ దాఖలు చేశారు. ఈ కేసులో ప్రభాకర్ రావే కీలకమని పేర్కొన్నారు. ఎస్ఐబీలో ఎస్‌వోటీని నెలకొల్పింది ఆయనేనని పబ్లిక్ ప్రాసిక్యూటర్ కోర్టుకు వివరించారు. ప్రభాకర్‌రావు ఆధ్వర్యంలోనే ఇది పని చేసిందన్నారు. '' ఫోన్ ట్యాపింగ్ ప్రధాన లక్ష్యంగా ఎస్‌వోటీ విధులు నిర్వహించింది. ప్రతిపక్ష నేతలు, కొందరు అధికారులు, వ్యాపారులు, రియల్టర్లను బెదిరించి డబ్బు వసూలు చేశారు. ఐపీఎస్ అధికారిగా పదవీ విరమణ పొందిన ప్రభాకర్‌రావు చట్టపరంగా దర్యాప్తునకు సహకరించలేదు.
ఇంటర్‌పోల్ రెడ్‌కార్నర్ నోటీసులు జారీ చేయడంతో ఆయన హైకోర్టును ఆశ్రయించారు. ప్రస్తుతం విదేశాల్లో ఉన్న అతడు... హైదరాబాద్ వస్తున్నానని ట్రయల్ కోర్టులో పిటిషన్ వేశారు. దాదాపు 9 నెలలు గడిచినా భారత్‌కు తిరిగి రాలేదు'' అని పబ్లిక్ ప్రాసిక్యూటర్ కోర్టుకు వివరించారు. అందువల్ల ఆయన బెయిల్ పిటిషన్ కొట్టివేసి, పోలీసు దర్యాప్తునకు సహకరించేలా ఆదేశాలివ్వాలని కోర్టుకు విజ్ఞప్తి చేశారు. వాదనలు విన్న ధర్మాసనం తదుపరి విచారణను ఈ నెల 15కి వాయిదా వేసింది.





# హెచ్‌సీయూ విద్యార్థులపై కేసులు ఉపసంహరించిన ప్రభుత్వం

**మొదటి పేజీ తరువాయి**

చేపట్టబోతున్న చర్యలను కొన్ని రోజుల క్రితం అడ్డుకున్నారు. ఈ క్రమంలోనే వారిపై కేసులు నమోదయ్యాయి. వీటిని తెలంగాణ ప్రభుత్వం ఉపసంహరించుకుంటున్నట్లు ఈరోజు (సోమవారం) స్పష్టం చేయడంతో విద్యార్థులకు ఊరట లభించింది.

మంత్రుల కమిటీ సమావేశంలో నిర్ణయం
కంచె గచ్చిబౌలి సమస్యపై తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసిన మంత్రుల కమిటీ సెక్రటేరియట్ లోసమావేశమైంది. ఈ భేటీలో ఏఐసీసీ తెలంగాణ ఇంచార్జ్ నటరాజన్ తో పాటు పలువురు మంత్రులు పాల్గొన్నారు. ఈ సమావేశానికి యూనివర్శిటీస్ టీచర్స్ అసోసియేషన్, సివిల్ సొసైటీ సభ్యులు హాజరయ్యారు. ఈ మేరకు పలు విజ్ఞప్తులు చేశారు టీచర్స్ అసోసియేషన్, సివిల్ సొసైటీ సభ్యులు.

ఇందులో విద్యార్థులపై కేసులతో పాటు యూనివర్శిటీ క్యాంపస్ నుంచి పోలీస్ బలగాలను వెంటనే ఉపసంహరించుకోవాలని, నిషేధాజ్ఞలను వెనక్కి తీసుకోవాలని సూచించారు. ఈ నేపథ్యంలో ఆందోళనలో పాల్గొన్న విద్యార్థులపై ఇటీవల నమోదు చేసిన అన్ని కేసులను ఉపసంహరించుకుంది ప్రభుత్వం. జ్యూడిషియల్ రిమాండ్ లో ఉన్న ఇద్దరు విద్యార్థులకు సంబంధించి కేసుల ఉపసంహరణకు వెంటనే చర్యలు చేపట్టాలని ఆదేశాల్లో పేర్కొంది.

ఇదిలా ఉంచితే, కంచ భూముల వ్యహహారం సుప్రీంకోర్టు వరకూ వెళ్లింది. ఇటీవల కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంపై దేశ సర్వోన్నత న్యాయస్థానం తీవ్రస్థాయిలో స్పందించిన సంగతి తెలిసిందే.. తమ తదుపరి ఉత్తర్వులు వెలువడే వరకు ఆ భూముల్లో చేపట్టిన అన్ని రకాల అభివృద్ధి పనులను నిలిపివేయాలంటూ తెలంగాణ ప్రభుత్వాన్ని ఆదేశించింది.

చట్టాన్ని ఎలా మీ చేతుల్లోకి తీసుకుంటారంటూ ప్రశ్నించింది. కేవలం మూడ్రోజుల వ్యవధిలో వంద ఎకరాల్లో చెట్లను కొట్టేయడాన్ని తీవ్రంగా తప్పుపట్టిన ధర్మాసనం.. ఇది చాలా తీవ్రమైన విషయమని, అంత అత్యవసరం ఏమొచ్చిందంటూ రాష్ట్ర ప్రభుత్వాన్ని

# 'కంచ' పోరు ఆగదు

**మొదటి పేజీ తరువాయి**

ఏర్పాటు, యూనివర్సిటీ తరలింపు వంటి ప్రతిపాదనలను ముందుకు తెస్తోందని ఆరోపించారు. 50 ఏళ్లకు పైగా సెంట్రల్ యూనివర్సిటీ పర్యావరణ పరిరక్షణకు, విజ్ఞానానికి కేంద్రంగా నిలిచిందని, ఎకో పార్క్ కన్నా గొప్పగా ఈ క్యాంపస్ పర్యావరణ సమతుల్యతను కాపాడుతోందన్నారు.

400 ఎకరాల పర్యావరణాన్ని కాపాడేందుకు పోరాటం ఇంకా మిగిలే ఉందని, ప్రభుత్వ బెదిరింపులను, దుష్ప్రచారాన్ని ఎదుర్కొని ముందుకు సాగాలని విద్యార్థులు, పర్యావరణవేత్తలు, ప్రజలకు పిలుపునిచ్చారు. 400 ఎకరాల పరిరక్షణకు బీఆర్ఎస్ కట్టుబడి ఉందని, విద్యార్థులకు అండగా నిలుస్తుందని కేటీఆర్ హామీ ఇచ్చారు. వేలం వేసే ప్రయత్నాన్ని విరమించుకుంటున్నట్లు ప్రభుత్వం ప్రకటించేదాకా పోరాటాన్ని కొనసాగిద్దామని చెప్పారు.ఈ

# తెలంగాణలో ఏడుగురు కొత్త ఎమ్మెల్సీల ప్రమాణ స్వీకారం



# అక్రమ నిర్మాణంపై చర్యలు తీసుకోవాలని 'జనం కోసం' ఫిర్యాదు

**జిహెచ్ఎంసి నోటీసులు.. కోర్టు ఉత్తర్వులు ధిక్కరించి నిర్మాణం : జనం కోసం**

**ఈ-కబురు, శేరిలింగంపల్లి :**
జిహెచ్ఎంసి నోటీసులను లెక్కచేయకుండా.. కోర్టు ఉత్తర్వులను ధిక్కరించి చేపట్టిన అక్రమ నిర్మాణంపై వెంటనే చర్యలు తీసుకోవాలని కోరుతూ జనం కోసం స్వచ్ఛంద సంస్థ సోమవారం ప్రజావాణిలో జిహెచ్ఎంసి అధికారులకు ఫిర్యాదు చేశారు. కోర్టు కేసు డిస్మిస్ అయ్యి రెండు సంవత్సరాల అవుతున్నా అక్రమ నిర్మాణంపై చర్యలు తీసుకోకపోవడం వెనక ఆంతర్యమేమిటని నిలదీశారు. ఈ మేరకు జనం కోసం స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు కసిరెడ్డి భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం చందానగర్ సర్కిల్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో టౌన్ ప్లానింగ్ ఏసిపి నాగిరెడ్డికి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా కసిరెడ్డి భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ చందానగర్ సర్కిల్ పరిధిలోని చందానగర్ లో ఎం. ప్రణీత ఎంసిహెచ్ రాఘవరావులు చేపట్టిన అక్రమ నిర్మాణంపై అధికారులు ఉదాసీనంగా వ్యవహరిస్తున్నారని అన్నార. అక్రమ నిర్మాణం ప్రారంభ దశలోనే ఫిర్యాదులు రావడంతో కోర్టు ఈ నిర్మాణంపై స్టేటస్ కో విధించిందని, కోర్టు స్టేటస్ కొను ధిక్కరించి నిర్మాణదారులు అక్రమ నిర్మాణాన్ని పూర్తి చేశారని అన్నారు. అక్రమ నిర్మాణంపై జిహెచ్ఎంసి నోటీసులు సైతం జారీ చేసిందని తెలిపారు. కోర్టు కేసు 2023లో డిస్మిస్ అయితే ఇప్పటివరకు ఎందుకు చర్యలు తీసుకోలేదని అధికారులను నిలదీశారు. జిహెచ్ఎంసి అధికారులు, ప్రజాప్రతినిధుల అండదండలతోనే సదరు అక్రమ నిర్మాణంపై చర్యలు తీసుకోవడం లేదని ఆరోపణలు ఉన్నాయన్నారు. కోర్టు కేసు డిస్మిస్ అయిన కారణంగా వెంటనే సదరు అక్రమ నిర్మాణంపై చర్యలు తీసుకొని.. నిర్మాణాన్ని కూల్చివేయాలని డిమాండ్ చేశారు.




# బీఆర్ఎస్ నాయకుడు మన్నె క్రిషాంక్ కు నోటీసులు జారీ

**గచ్చిబౌలి మార్ఫింగ్ వీడియోలపై చర్యలు చేపట్టిన పోలీసులు**

**ఈ-కబురు, శేరిలింగంపల్లి :**
దేశ వ్యాప్తంగా సంచలనం సృష్టించిన హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి చెందిన కంచె గచ్చిబౌలి భూముల వివాదంపై పోలీసులు దూకుడు పెంచారు. మార్ఫింగ్ వీడియోలతో విద్యార్థులను రెచ్చగొట్టారని బిఆర్ఎస్ నాయకుడు మన్నె క్రిషాంక్, సోషల్ మీడియా ఇంచార్జ్ కొనతం దిలీప్ మీద ఇప్పటికే కేసు నమోదు చేసిన గచ్చిబౌలి పోలీసులు విచారణకు హాజరుకావాలంటూ సోమవారం నోటీసులు జారీ చేశారు. మన్నె క్రిషాంక్ కు బిఆర్ఎస్ భవన్ వద్ద, కొనతం దిలీప్ కు మెయిల్ ద్వారా నోటీసులను జారీ చేశారు. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి... కంచె గచ్చిబౌలిలోని 400 ఎకరాల హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల వివాదం దేశ వ్యాప్తంగా తీవ్ర చర్చనీయాంశంగా మారిన విషయం తెలిసిందే. కాగా ఈ భూముల పర్యావరణం, జంతువుల మీద మార్ఫింగ్ ఫోటోలతో విద్యార్థులను రెచ్చగొట్టారంటూ బాగన్నగారి అరుణ్ కుమార్ రెడ్డి అనే వ్యక్తి గచ్చిబౌలి పోలీసులకు కొన్ని రోజుల క్రితం పిర్యాదు చేశాడు. ఈ పిర్యాదుపై స్పందించిన గచ్చిబౌలి పోలీసులు సోషల్ మీడియాలో అసత్య ప్రచారం చేశారంటూ మన్నె క్రిషాంక్,



కొనతం దిలీప్ మీద బిఎన్ఎస్ సెక్షన్ 353(1) (బి), 353(1)సి, 353/2,192, 196(1), 61(1)ఏల కింద కేసు నమోదు చేశారు. ఈకేసులో భాగంగా విచారణకు హాజరు కావాలంటూ సోమవారం ఇద్దరికీ పోలీసులు నోటీసులు జారీ చేశారు. బిఆర్ఎస్ నాయకుడు మన్నె క్రిషాంక్ తెలంగాణ భవన్ లో ఉండగా, ఆయనను తెలంగాణ భవన్ బయటకు పిలిచి నోటీసులు అందజేశారు. మరోవైపు కొనతం దిలీప్ కు నోటీసులు జారీ చేసేందుకు కొండాపూర్ లోని ఆయన నివాసానికి వెళ్లగా, దిలీప్ అందుబాటులో లేకపోవడంతో ఈమెయిల్. వాట్సాప్ ద్వారా నోటీసులను జారీ చేశారు.

# వేదింపులపై మహిళ పిర్యాదు కేసు నమోదు

**ఈ-కబురు, శేరిలింగంపల్లి :**
తనను వేధించడంతో పాటు అసభ్యపదజాలంతో దూషించాడని ఓ ప్రభుత్వ పాఠశాల హెడ్ మాస్టర్ మీద అదే పాఠశాలలో ఆయాగా విధులు నిర్వహిస్తున్న మహిళ పిర్యాదు చేయడంతో రాయదుర్గం పోలీసులు కేసు నమోదు చేశారు. రాయదుర్గం పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్న ఈ సంఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి... రాయదుర్గంలోని మండల పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో 30 సంవత్సరాల వయస్సు గల మహిళ ఆయాగా విధులు నిర్వహిస్తుంది. ఇదే పాఠశాల ఆవరణలో ఉన్న జిల్లా పరిషత్ హై స్కూల్ హెడ్ మాస్టర్ ఎస్ కే. తాజుబాబు తనను వేధింపులకు గురి చేయడంతో పాటు అసభ్య పదజాలంతో దూషించాడని ఆయా మార్చి 28వ తేదీన రాయదుర్గం పోలీసులకు పిర్యాదు చేసింది. ఈ పిర్యాదుపై కేసు నమోదు చేసుకున్న రాయదుర్గం పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

# దొంగలు బాబోయ్... నీటి దొంగలు...

**మొదటి పేజీ తరువాయి**

నీరులా అక్రమంగా నీటి వ్యాపారం సాగిస్తున్నా పట్టించుకునే వారు కరువయ్యారు. అధికారుల నిర్లక్ష్యాన్ని ఆసరాగా చేసుకుంటున్న నీటి దొంగలు రోజురోజుకు తమ వ్యాపారాన్ని విస్తరిస్తున్నారు. ప్రజల నీటి అవసరాలను ఆసరాగా చేసుకుంటున్న నీటి వ్యాపారులు లక్షలు గడిస్తున్నారు. ఇంత జరుగుతున్నా ప్రభుత్వ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. ఈ తరహా నేరాన్ని నివారించేందుకు ప్రభుత్వం రూపొందించిన వాల్టా చట్టం అపహాస్యానికి గురవుతుంది. హైటెక్ మండలంగా పేరుగాంచిన శేరిలింగంపల్లిలో ప్రస్తుత వర్షాభావ పరిస్థితిలో తీవ్ర నీటి ఇబ్బందులు తలెత్తుతున్నాయి. కొండాపూర్, మియాపూర్, గచ్చిబౌలి, మాదాపూర్, చందానగర్ వంటి ప్రాంతాల్లో భూగర్భ జలాలు అడుగంటి పోవడంతో ఇళ్లలో ఉన్న బోర్లు ఎండిపోయి ప్రజలు తీవ్రంగా సతమతం అవుతున్నారు. దీన్ని ఆసరాగా చేసుకుని అక్రమనీటి వ్యాపారులు విజృంభిస్తున్నారు.

**సిరులు కురిపిస్తున్న వ్యాపారం...**
ఒక్క ఎండాకాలమే కాకుండా సంవత్సరం పొడవునా వీరి వ్యాపారం మూడు బోర్లు అరవై ట్యాంకర్లుగా సాగుతుంది. శివారు పరిధిలో ప్రతిరోజు మంచినీటి వ్యాపారం లక్షల్లో జరుగుతుంది. ఎండాకాలంలో బోర్లు ఎండిపోయిన ఇళ్లలోని ప్రజలు సైతం వీటిని ఆశ్రయిస్తుండడంతో అక్రమార్కుల దందా వెలిగిపోతుంది. బడా కంపెనీలకు, వ్యాపార సంస్థలకు, హోటళ్లకు, నివాస గృహాలకు నీటిని విక్రయిస్తున్నారు. 20వేల లీటర్ల ట్యాంకర్ కు 2,500, 10వేల లీటర్ల ట్యాంకర్ కు 1,500, 5వేల లీటర్ల ట్యాంకర్ కు 1,000 రూపాయల చొప్పున వసూలు చేస్తున్నారు. నీటి వ్యాపారులు ట్యాంకర్లలో నింపుతున్న నీటి గుంతలను చూస్తే ప్రజలు ఆ నీళ్లను ముట్టుకునేందుకు సాహసించరు. ఒక్కో నీటి గుంత చెత్తాచెదారంతో నిండిపోయి, పాకురు పట్టి కనిపిస్తున్నాయి.

**అక్రమ నీటి వ్యాపారానికి డెన్ గా మారిన గౌలిదొడ్డి...**
ఐటీ కారిడార్ కు ఆనుకొని ఉన్న గౌలిదొడ్డి అక్రమనీటి వ్యాపారానికి కేంద్రంగా మారుతుంది. గౌలిదొడ్డి పెట్రోల్ పంపు వెనక ఉన్న ఖాళీ ప్రదేశంలో పదులకొద్దీ బోర్లు వేసిన అక్రమనీటి వ్యాపారులు భారీ మోటార్లతో 24 గంటల పాటు నీటిని తోడుతూ... తాత్కారికంగా ఏర్పాటు చేసిన నీటి గుంతలను నింపుతున్నారు. వాటి నుంచి వాటర్ ట్యాంకర్లను నింపుతూ ఐటీ కారిడార్ లోని పలు సంస్థలు, శేరిలింగంపల్లి అంతటా నివాస గృహాలకు సరఫరా చేస్తున్నారు. అక్రమ నీటి వ్యాపారులు భారీ మోటార్లతో నీటిని తోడుతుండడంతో పక్కనే ఉన్న జర్నలిస్టు కాలనీ, గోపనపల్లి, గౌలుదొడ్డి లలో ఇళ్లలోని బోర్లు ఎండిపోయి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు ప్రభుత్వ అనుమతి లేకుండా బోర్లు వేసినా, సదరు నీటిని విక్రయించినా చట్ట ప్రకారం నేరం. రెవెన్యూ యంత్రాంగం వీరిపై కఠిన చర్యలు తీసుకోని అక్రమ నీటి వ్యాపారం నిర్వహిస్తున్న వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి ట్యాంకర్లను సీజ్ చేయాలి. కానీ మన రెవెన్యూ అధికారులు అక్రమ నీటి వ్యాపారులతో కుమ్మక్కై ప్రజలకు ఉపయోగపడాల్సిన భూగర్భజలాలను దుర్వినియోగం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి అక్రమ నీటి వ్యాపారానికి అడ్డుకట్ట వేయాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.










# దేశవ్యాప్తంగా పెరిగిన పెట్రోల్, డీజిల్ ధరలు

**2025 ఏప్రిల్ 8 నుంచి అమలులోకి వచ్చేలా పెట్రోల్, డీజిల్‌పై ఎక్సైజ్ సుంకాన్ని లీటరుకు రూ. 2 చొప్పున కేంద్రం సోమవారం పెంచింది. ప్రపంచ చమురు ధరలలో కొనసాగుతున్న హెచ్చుతగ్గులు, ట్రంప్ సుంకాల మధ్య ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది.**

మంత్రిత్వ శాఖ వెల్లడించిన తన నోటిఫికేషన్‌లో.. పెరిగిన ఎక్సైజ్ సుంకం రిటైల్ ధరలను ఎప్పుడు, ఎలా ప్రభావితం చేస్తుందో వెల్లడించనప్పటికీ.. భారత వినియోగదారులపై దీని ప్రభావం ఉండదని ధృవీకరించింది. అంతర్జాతీయ చమురు ధరలు తగ్గడం వల్ల పెట్రోల్, డీజిల్ ధరలలో ఇటీవల తగ్గింపులతో ఎక్సైజ్ సుంకం పెరుగుదల సమతుల్యంగా ఉంటుందని భావిస్తున్నారు.

భారతదేశంలో లోక్‌సభ ఎన్నికలకు ముందు మార్చి 14న ఇంధన ధరలలో చివరి తగ్గింపు జరిగింది. ఎక్సైజ్ సుంకాన్ని రెండు సార్లు తగ్గించడంతో పెట్రోల్ & డీజిల్ ఎక్సైజ్‌ను లీటరుకు వరుసగా రూ. 13, రూ. 16 చొప్పున తగ్గించారు.

ఇటీవల చమురు మంత్రి హర్దీప్ సింగ్ పూరి పెట్రోల్, డీజిల్ ధరలలో మరింత తగ్గింపు గురించి ఆశావాదం వ్యక్తం చేశారు, ఇది ప్రపంచ ముడి చమురు ధరలు ప్రస్తుత కనిష్ట స్థాయిలో ఉండటంపై ఆధారపడి ఉంటుందని అన్నారు....




# బ్యాంక్ ఖాతాలు వారివే ఎక్కువ: డేటా విడుదల

**న్యూఢిల్లీ: దేశీయంగా బ్యాంక్ ఖాతాల్లో మహిళల వాటా 39.2 శాతమని ఒక నివేదికలో కేంద్ర ప్రభుత్వం పేర్కొంది. గ్రామీణ ప్రాంతాలలో అయితే మరింత అధికంగా 42.2 శాతంగా నమోదైనట్లు వెల్లడించింది. 'ఉమన్ అండ్ మెన్ ఇన్ ఇండియా 2024: సెలెక్టెడ్ ఇండికేటర్స్, డేటా' పేరుతో గణాంకాలు, పథకాల అమలు శాఖ నివేదిక విడుదల చేసింది.**

దీని ప్రకారం మహిళల ఖాతాల ద్వారా మొత్తం బ్యాంక్ డిపాజిట్లలో 39.7 శాతం లభిస్తున్నాయి. ఇక కొన్నేళ్లుగా స్టాక్ మార్కెట్లో ప్రజల పెట్టుబడులు పెరుగుతున్నాయి. దీంతో డీమ్యాట్ ఖాతాల సంఖ్య బలపడుతూ వస్తోంది. 2021 మార్చి 31లో నమోదైన 33.26 మిలియన్ డీమ్యాట్ ఖాతాలు 2024 నవంబర్ 30కల్లా 143.02 మిలియన్లకు చేరాయి. వెరసి నాలుగు రెట్లుపైగా ఎగశాయి. వీటిలో పురుషుల ఖాతాలు భారీగా 26.59 మిలియన్ల నుంచి 115.31 మిలియన్లకు జంప్‌చేశాయి. అయితే మహిళల ఖాతాలు సైతం 6.67 మిలియన్ల నుంచి 27.71 మిలియన్లకు ఎగశాయి. 952లో 17.32 కోట్లుగా నమోదైన మహిళా ఓటర్ల సంఖ్య 2024 కల్లా 97.8 కోట్లకు జంప్‌చేసింది. కనీసం ఒక మహిళా డైరెక్టర్‌గల.. డీపీఐఐటీ గుర్తింపు పొందిన స్టార్టప్‌లలోనూ పురోగతి కనిపిస్తోంది. 2017లో ఈ తరహా స్టార్టప్‌లు 1,943 నమోదు కాగా.. 2024కల్లా 17,405కు ఎగశాయి. వెర



# దేశవ్యాప్తంగా రూ.50 పెరిగిన వంట గ్యాస్ ధరలు

కేంద్ర ప్రభుత్వం పెట్రోల్, డీజిల్‌పై ఎక్సైజ్ సుంకాన్ని పెంచిన వెంటనే.. గ్యాస్ ధరల పెంపు కూడా జరిగింది. ఎల్‌పీజీ వంట గ్యాస్ సిలిండర్ ధర రూ. 50 పెరిగింది. ఇది ఉజ్వల పథకం సిలిండర్లకు వర్తిస్తుంది. ఈ ధరలు రేపటి నుంచి అమలులోకి రానున్నాయి.

ధరల పెరుగుదల గురించి కేంద్ర పెట్రోలియం మంత్రి హర్దీప్ సింగ్ పూరి మాట్లాడుతూ.. 14.2 కేజీల ఎల్‌పీజీ సిలిండర్ ధర రూ. 500 నుంచి రూ. 550కు పెరిగింది. ఈ ధర ప్రధాన మంత్రి ఉజ్వల యోజన లబ్ధిదారులకు వర్తిస్తుంది. ఇతరులు రూ. 853 చెల్లించాల్సి (ధరల పెరుగుదలకు ముందు ఈ ధర రూ. 803గా ఉండేది) ఉంటుంది.

ఈ సందర్భంగా పెట్రోల్, డీజిల్ పై ఇటీవల ఎక్సైజ్ సుంకం పెంపు వినియోగదారులపై భారం మోపడానికి ఉద్దేశించినది కాదు. సబ్సిడీ గ్యాస్ ధరల కారణంగా చమురు మార్కెటింగ్ కంపెనీలు ఎదుర్కొన్న 43,000 కోట్ల నష్టాన్ని భర్తీ చేయడానికి ఇది సహాయపడుతుందని మంత్రి స్పష్టం చేశారు.

# నీళ్లు లేకుండా బట్టలు ఉతికేద్దామా?

**అదెలా సాధ్యం అనే డౌట్ వచ్చిందా? నీళ్లు లేకుండా చిన్న పని కూడా చేయలేం కదా? అలాంటిది బట్టలు ఉతకడమా? వినడానికే వింతగా ఉంది.. అని అనుకుంటున్నారా? టెక్నాలజీతో ఏదైనా సాధ్యమే. సమస్త ప్రాణకోటికీ నీరు ఎంత అవసరమో ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. అయితే, ప్రపంచం సాంకేతికంగా ఎంత ముందుకు వెళుతున్నా.. నీటి కష్టాలు మాత్రం తీరడంలేదు. ఈ భూ మండలంపై 71 శాతానికి పైగా నీరున్నా.. మనిషి అవసరాలకు ఉపయోగపడేది కేవలం ఒక శాతం మాత్రమే. జనం పెరిగిపోవడం, వాతావరణ మార్పులు వెరసి.. నీటి కష్టాలు నానాటికీ తీవ్రమవుతున్నాయి.**



నిత్య జీవితంలో మనిషికి నీటి అవసరం చాలా ఉంటుంది. పట్టణాల్లో అయితే సగటున ఒక వ్యక్తి వంటకు, స్నానాలకు, బట్టలు ఉతకడానికి, ఇంటి అవసరాలు తదితరాల కోసం రోజూ 135 లీటర్ల నీటిని వినియోగిస్తున్నాడు. ఇక మన దేశంలో అయితే ఒక్కో ధోబీ ఘాట్‌లో రోజుకు 78 వేల లీటర్లకు పైగా నీటిని వినియోగిస్తున్నారు. పైగా ఇలా బట్టలు ఉతకడం వల్ల నీటి వృథా అవడమే కాదు.. టన్నుల కొద్దీ డిటర్జెంట్లు, మైక్రో ప్లాస్టిక్‌లు, రసాయనాలు నదులు, సరస్సుల్లోకి విడుదలై ఆ నీటి వనరులను కలుషితం చేస్తున్నాయి.

**మరి ప్రత్యామ్నాయమేంటి?**

బట్టలు ఉతకడానికి వాషింగ్ మెషీన్లు వినియోగించడం తెలిసిందే. సాధారణంగా వాషింగ్ మెషీన్‌లో ఒకసారి బట్టలు ఉతకడానికి 30 నుంచి 40 లీటర్ల నీళ్లు సరిపోతాయి. మామూలుగా బట్టలు ఉతకడంతో పోలిస్తే ఇది తక్కువే. ప్రస్తుతం బట్టలు ఉతకడానికి నీరు (హెచ్‌టూఓ) తప్ప మరో ప్రత్యామ్నాయం లేదు. ఈ నేపథ్యంలో అసలు నీళ్లే లేకుండా బట్టలు ఉతకలేమా అనే ఆలోచన రావడంతో ఆ దిశగా అడుగులు ముందుకు పడ్డాయి. తొలుత నైలాన్ బీడ్స్ సహాయంతో దుస్తులు ఉతికే వాషింగ్ మెషీన్ వచ్చింది.అయితే, ఇది పూర్తిగా నీరు, డిటర్జెంట్ లేకుండా ఆ పని చేయలేకపోయింది. కానీ 80 శాతం వరకు నీటిని ఆదా చేసింది. తర్వాత కాలంలో కూడా వీటికి సంబంధించి పలు పరిశోధనలు జరిగాయి. ఈ క్రమంలో కార్బన్ డైఆక్సైడ్ (సీ వోటూ) ఉపయోగిస్తే.. నీటి అవసరమే ఉండదని తేల్చారు. ద్రవరూప కార్బన్ డై ఆక్సైడ్‌తో బట్టలు ఉతకడం సులభమేనని నిర్ధారణకు వచ్చారు.

**ఎలా పనిచేస్తుంది?**

ఇది మామూలు వాషింగ్ మెషీన్ల కంటే పెద్దగా ఉంటుంది. ఇందులో కార్బన్ డైఆక్సైడ్ గ్యాస్ రూపంలో ఉంటుంది. దుస్తులను నిర్దేశిత చాంబర్‌లో వేసి స్విచ్ ఆన్ చేయాలి. అప్పుడు గ్యాస్ రూపంలో ఉన్న కార్బన్ డైఆక్సైడ్ ద్రవరూపంలోకి మారి బట్టలకు ఉన్న మురికిని వదిలిస్తుంది. బట్టలు ఉతకడం పూర్తయిన తర్వాత ఆ ద్రవం తిరిగి గ్యాస్ రూపంలోకి మారిపోయి.. పునర్వినియోగానికి సిద్ధంగా ఉంటుంది. నీటి వినియోగం లేనందున బట్టలు మళ్లీ ఆరబెట్టాల్సిన అవసరం లేదు. బట్టలు ఉతకడం పూర్తయిన తర్వాత పొడిగానే బయటకు వస్తాయి.

**ప్రయోజనాలేంటి?**

**ఈ మెషీన్‌కు నీళ్లే కాదు..**

ఎలాంటి డిటర్జెంట్లూ అవసరం లేదు. దుస్తులు పాడైపోతాయనే బెంగా లేదు. పైగా ఎక్కువకాలం మన్నికగా ఉంటాయి. అంతేకాదు ఇది పర్యావరణ అనుకూలంగానూ ఉంటుంది. ఇక ప్రతికూలతల విషయానికి వస్తే.. ఖరీదు కాస్త ఎక్కువే. దీన్ని ఇంట్లో పెట్టడానికి కాస్త ఎక్కువ ప్లేస్ కావాలి. అయితే నీరు, ఇతరత్రా నిర్వహణ వ్యయం ఆదాతో పోలిస్తే వీటిని ప్రతికూలతలుగా పరిగణించక్కర్లేదనేది నిపుణుల మాట.

**మన మార్కెట్లో అందుబాటులో ఉన్నాయా?**

ప్రస్తుతానికి ఈ వాషింగ్ మెషీన్లు యూఎస్, యూకే, జపాన్ వంటి దేశాల్లో వినియోగంలో ఉన్నాయి. ముఖ్యంగా హోటళ్లు, ఆస్పత్రుల వంటి చోట్ల వినియోగిస్తున్నారు. ఇంటి అవసరాలకు ఉపయోగించడం ఇంకా మొదలుకాలేదు. ప్రపంచవ్యాప్తంగా పలు వాషింగ్ మెషీన్ల బ్రాండ్లు వీటిని పరీక్షిస్తున్నాయి. అయితే అత్యధిక జనాభా కలిగి, అత్యధిక నీటి అవసరం ఉన్న భారత్ మాత్రం ఆ దిశగా ఇంకా ప్రయత్నించడం లేదు. ఈ విధానం వల్ల కలిగే ప్రయోజనాల గురించి అందరికీ అవగాహన కల్పించి, ఆ మేరకు సాంకేతికతను అందిపుచ్చుకుంటే మనం కూడా ఎంతో నీటిని ఆదా చేసే అవకాశం ఉంటుంది.

# ఐపీఓకు రెండు కంపెనీలు రెడీ

**ఐపీఓ ద్వారా నిధుల సమీకరించేందుకు రెండు కంపెనీలు సిద్ధమయ్యాయి. సాయి ఇన్ఫినియం, అడ్వాన్స్ ఆగ్రోలైఫ్ సంస్థలు పబ్లిక్ ఇష్యూకు అనుమతులు కోరుతూ సెబీకి ముసాయిదా పత్రాలు సమర్పించాయి. ఈ రెండు ఇష్యూలు ఆఫర్ ఫర్ సేల్ (ఓఎఫ్ఎస్) లేకుండానే జరగనున్నాయి.**

సాయి ఇన్ఫినియం 1.96 కోట్ల తాజా ఈక్విటీలు జారీ చేయనుంది. సమీకరించిన నిధుల్లో 17.4 మెగావాట్ల హైబ్రిడ్ పవర్ ప్లాంట్ నిర్మాణానికి రూ.130 కోట్లు, రోలింగ్ మిల్లు కొనుగోలుకు రూ.65 కోట్లు, కార్గో వెసెల్ కొనుగోలుకు రూ.19 కోట్లు ఉపయోగించనుంది.




**అడ్వాన్స్ ఆగ్రోలైఫ్**

అగ్రోకెమికల్ తయారీ కంపెనీ 'అడ్వాన్స్ అగ్రోలైఫ్' 1.92 కోట్ల తాజా ఈక్విటీ షేర్ల ద్వారా నిధులు సమీకరించనుంది. అర్హులైన కంపెనీ ఉద్యోగులకు రిజర్వేషన్ సదుపాయం కల్పించింది. అలాంటి వారికి డిస్కౌంట్‌తో షేర్లు కేటాయించనుంది. సమీకరించిన నిధుల్లో రూ.135 కోట్లు మూలధన అవసరాలకు మిగిలిన మొత్తాన్ని సాధారణ కార్పొరేట్ అవసరాలకు వినియోగించనుంది.

## 10 సెకన్లలో రూ.20లక్షల కోట్లు ఉఫ్..

# మార్కెట్లకు ఎందుకింత 'బ్లడ్‌బాత్'..?

**స్టాక్ మార్కెట్లు భారీ నష్టాల్లో కొనసాగుతున్నాయి. కేవలం 10 సెకన్లలోనే మదుపర్ల సంపద రూ.20లక్షల కోట్ల మేర ఆవిరైంది. మరి దీనికి కారణాలేంటీ?**

**ఈ కబురు,ముంబయి:**

ట్రంప్ టారిఫ్ బాంబ్‌తో నెలకొన్న మాంద్యం భయాలు.. ప్రపంచ వాణిజ్యయుద్ధ ఆందోళనలు భారత స్టాక్ మార్కెట్ల ను ముంచేశాయి. కనివినీ ఎరుగని రీతిలో దేశీయ సూచీలు కుప్పకూలాయి. కేవలం 10 సెకన్ల వ్యవధిలోనే మదుపర్ల సంపద ఏకంగా రూ.20లక్షల కోట్ల మేర ఆవిరైందంటే.. మార్కెట్ల పతనం ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చు.

ట్రేడింగ్ ఆరంభంలో సెన్సెక్స్ 3,939.68 పాయింట్లు (5.22శాతం) కుంగింది. ఆ సమయంలో బీఎస్ఈ నమోదిత కంపెనీల మార్కెట్ విలువ రూ.20,16,293.53 కోట్లు తగ్గి.. రూ. 3,83,18,592.93 కోట్లకు చేరింది. బీఎస్ఈ మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్ సూచీలు 10శాతం మేర కుంగాయి. మార్కెట్ అస్థిరతను సూచించే విక్స్ ఇండెక్స్ ఏకంగా 57శాతం పెరిగింది.



ట్రంప్ టారిఫ్‌ల దెబ్బతో ప్రపంచవ్యాప్తంగా అనేక మార్కెట్లపై తీవ్ర ప్రభావం పడింది. సోమవారం ఆసియా, ఐరోపా సూచీలు భారీ నష్టాలను చవిచూస్తున్నాయి. జపాన్ నిక్కీ 7శాతం మేర నష్టాల్లో ఉంది. గత వారాంతంలో అమెరికా మార్కెట్లు కూడా భారీగా కుదలేయ్యాయి. సోమవారం కూడా వాల్‌స్ట్రీట్‌లో తీవ్ర నష్టాలు తప్పవని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

ట్రంప్ టారిఫ్‌లతో ద్రవ్యోల్బణం పెరిగి.. కార్పొరేట్ లాభాలు తగ్గొచ్చని నిపుణులు అంచనా వేస్తున్నారు. ఇది వినియోగదారుల సెంటిమెంట్‌పై ప్రతికూల ప్రభావం చూపొచ్చు. ఫలితంగా ఆర్థిక వృద్ధి నెమ్మదించే అవకాశాలున్నాయి. దీంతో మాంద్యం భయాలు నెలకొన్నాయి. అమెరికాతో పాటు ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక మాంద్యం నెలకొనే అవకాశాలను జేపీ మోర్గాన్ 40 శాతం నుంచి 60 శాతానికి పెంచింది.

ఇప్పటికే 180కి పైగా దేశాల నుంచి ట్రంప్ సర్కారు బేస్ టారిఫ్ అయిన 10శాతం సుంకాలను వసూలు చేస్తోంది. వాణిజ్య లోటు పరిష్కారమయ్యే వరకు సుంకాలపై వెనక్కి తగ్గేది లేదని అమెరికా అధ్యక్షుడు మరోసారి స్పష్టంచేశారు. దీంతో మదుపర్లలో ఆందోళన నెలకొంది.

ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక అనిశ్చితుల నేపథ్యంలో ఏప్రిల్‌లో ఫారిన్ పోర్ట్‌ఫోలియో ఇన్వెస్టర్లు తమ పెట్టబడులను ఉపసంహరించుకుంటున్నారు. ఈ నెలలో ఇప్పటివరకు రూ.13,730 కోట్ల విలువైన ఈక్విటీలను ఎఫ్‌పీఐలు విక్రయించారు. ట్రంప్ యంత్రాంగంతో భారత్ డీల్ కుదుర్చుకోకపోతే.. ఈ అమ్మకాలు మరింత ఎక్కువగా ఉండొచ్చని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

ఈ నెలలో కంపెనీలు దిగ్గజ త్రైమాసిక ఫలితాలను ప్రకటించనున్నాయి. దీనికి తోడు, ఆర్‌బీఐ ద్రవ్యపరపతి విధాన సమీక్ష కూడా ప్రారంభమైంది. ఏప్రిల్ 9న ఆర్‌బీఐ తమ నిర్ణయాలను వెల్లడించనుంది. ఈ పరిణామాలపై దృష్టిపెట్టిన మదుపర్లు విక్రయాలకు మొగ్గు చూపారు. దీంతో మార్కెట్లు బేర్‌మన్నాయి.



# తల్లీకొడుకు... యాక్షన్

నందమూరి కల్యాణ్‌రామ్ హీరోగా, విజయశాంతి లీడ్ రోల్‌లో నటించిన చిత్రం 'అర్జున్ సన్నాఫ్ వైజయంతి'. సయీ మంజ్రేకర్ హీరోయిన్‌గా నటించిన ఈ చిత్రంలో సోహైల్ ఖాన్, శ్రీకాంత్, 'యానిమల్' పృథ్వీరాజ్ ఇతర కీలక పాత్రల్లో నటించారు. అశోక క్రియేషన్స్, ఎన్టీఆర్ ఆర్ట్స్ పతాకాలపై ముప్పా వెంకయ్య చౌదరి సమర్పణలో ప్రదీప్ చిలుకూరి దర్శకత్వంలో అశోక్ వర్ధన్ ముప్పా, సునీల్ బలుసు నిర్మించిన ఈ చిత్రం ఈ నెల 18న విడుదల కానుంది. ఈ సినిమాలో తల్లీకొడుకు పాత్రల్లో విజయశాంతి, కల్యాణ్‌రామ్ నటించారు. అర్జున్ పాత్రలో కల్యాణ్‌రామ్, ఐపీఎస్ పోలీసాఫీసర్ వైజయంతి పాత్రలో విజయశాంతి నటించారు. శ్రీరామ నవమి సందర్భంగా ఈ సినిమా కొత్త స్టిల్‌ను రిలీజ్ చేశారు. తల్లీకొడుకు యాక్షన్‌కి సై అన్నట్లుగా ఓ స్టిల్ ఉంది. "మంచి సినిమాటిక్ ఎక్స్‌పీరియన్స్‌తో ఈ మూవీ ఆడియన్స్‌ను అలరిస్తుంది" అని





## మళ్లీ కలిసిన తారక్-సుక్కు.. కారణం ఏంటి?

పుష్ప 2తో పాన్ ఇండియా బ్లాక్ బస్టర్ కొట్టిన దర్శకుడు సుకుమార్.. ప్రస్తుతానికైతే ఖాళీగానే ఉన్నాడు. 'పెద్ది' షూటింగ్ పూర్తయిన తర్వాత చరణ్ తో సినిమా చేయాల్సి ఉంది. అప్పటివరకు స్క్రిప్ట్ వర్క్ అంతా పూర్తి చేసుకోవచ్చు. మరోవైపు తారక్ కూడా వార్ 2 చేస్తున్నాడు. త్వరలో ప్రశాంత్ నీల్ ప్రాజెక్ట్ లో జాయిన్ అవుతాడు. అలాంటిది ఇప్పుడు వీళ్లిద్దరూ కలిశారు.

మరి సందర్భం ఏంటో తెలీదు గానీ సుకుమార్ ఇంటికి ఎన్‌టీఆర్ వెళ్లాడు. ఈ విషయాన్ని సుక్కు భార్య తబిత ఇన్ స్టాలో పోస్ట్ చేశారు. 'తారక్ కి ప్రేమతో' అని సుకుమార్ భుజంపై తారక్ వాలి ఉన్న ఫొటోని పోస్ట్ చేశారు. దీన్ని తారక్ రీ పోస్ట్ చేయగా.. మళ్లీ దీన్ని సుకుమార్ రీ పోస్ట్ చేసి.. 'మై అభిరామ్' అని రాసుకొచ్చాడు.

గతంలో సుకుమార్.. ఎన్టీఆర్ తో 'నాన్నకు ప్రేమతో' సినిమా తీశాడు. సంక్రాంతికి రిలీజైన ఈ చిత్రం హిట్ అయింది. మళ్లీ వీళ్లిద్దరూ ఎప్పుడు కలిసి పనిచేస్తారా అని ఫ్యాన్స్ అనుకుంటున్నారు. ఇలాంటి టైంలో వీళ్లు కలవడం కొత్త ప్రాజెక్ట్ ఏమైనా ప్లాన్ చేస్తున్నారా అనే సందేహాలు రేకెత్తిస్తోంది.

## ఉంటానో మధ్యలోనే తీసేస్తారో అనుకున్నా

టాలీవుడ్ లో తెలుగమ్మాయిలు చాలా తక్కువ. ఉన్నవాళ్లలో కూడా రెగ్యులర్ సినిమాలు చేసేవాళ్లు ఇంకా తక్కువని చెప్పొచ్చు. రీసెంట్ గా 'మ్యాడ్ స్క్వేర్'లో లైలా పాత్రలో కనిపించిన అలరించిన ప్రియాంక జవాల్కర్ తెలుగు బ్యూటీనే. అనంతపురంలో పెరిగిన ఈమె.. తాజాగా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ కెరీర్ ప్రారంభంలో అనుభవాల్ని పంచుకుంది.

'నేను సినిమాల్లో ప్రయత్నిస్తున్నానని మా ఇంట్లో తెలుసు. అలా నాకు విజయ్ దేవరకొండ 'ట్యాక్సీవాలా'చిత్రంతో అవకాశమొచ్చింది. అయితే వారం రోజుల షూటింగ్ అయ్యేంత వరకు ఎవరికీ ఈ విషయం చెప్పలేదు. గీతా ఆర్ట్స్ లాంటి పెద్ద సంస్థలో నా మొదటి సినిమా. అసలు ఉంటానో మధ్యలోనే తీసేస్తారో అని భయంగా ఉండేది.'

'అందుకే షూటింగ్ మొదలైన వారం వరకు ఈ సినిమాలో నేనే హీరోయిన్ ఎవరికీ చెప్పలేకపోయా. కాస్త నమ్మకం రాగానే ఇంట్లో చెప్పాను. అప్పుడు వాళ్లు కూడా సంతోషపడ్డారు. తర్వాత అందరికీ చెప్పుకొన్నాను' అని ప్రియాంక చెప్పుకొచ్చింది.

షార్ట్ ఫిల్మ్స్ తో కెరీర్ మొదలుపెట్టిన ప్రియాంక.. 2017లో 'కలవరమాయే' మూవీతో హీరోయిన్ అయింది. కానీ ట్యాక్సీవాలా చిత్రంతో గుర్తింపు వచ్చింది. తర్వాత ఎస్ఆర్ కల్యాణ మండపం, తిమ్మరసు, టిల్లు స్క్వేర్ తదితర చిత్రాలు చేసింది. కాకపోతే ఈమెకు పెద్దగా గుర్తింపు రాలేదు.



## తనతో 15 ఏళ్ల ఏజ్ గ్యాప్.. నాకేం ఇబ్బంది లేదు: తమన్నా

మిల్కీ బ్యూటీ తమన్నా ప్రస్తుతం ఓదెల-2 మూవీతో ప్రేక్షకుల ముందుకు రానుంది. గతంలో సూపర్ హిట్‌గా నిలిచిన ఓదెల రైల్వేస్టేషన్ సీక్వెల్‌గా ఈ సినిమాను తెరకెక్కించారు. అశోక్ తేజ డైరెక్షన్‌లో వస్తోన్న ఈ థ్రిల్లర్ మూవీ ఈనెల 17న థియేటర్లలో సందడి చేయనుంది. ఈ నేపథ్యంలోనే ఈ సినిమా ట్రైలర్‌ను ఏప్రిల్ 8న విడుదల చేస్తామని మేకర్స్ ప్రకటించారు.

ఇక సినిమాల సంగతి పక్కనపెడితే.. ఈ ముద్దుగుమ్మ ఎక్కువగా ముంబయిలోనే ఉంటోంది. బాలీవుడ్‌లో కొన్ని సినిమాలు, సిరీస్‌లు చేసిన తమన్నా.. ప్రముఖ నటి రవీనా టాండన్ కూతురు రషా తడానీతో సన్నిహితంగా ఉంటోంది. అంతే కాదు..వీరిద్దరు బెస్ట్ ఫ్రెండ్స్ కూడా. తరచుగా బీటౌన్‌లో పార్టీలకు హాజరవుతూ సందడి చేస్తుంటారు. అలా వీరిద్దరి స్నేహం బాలీవుడ్‌లో ప్రస్తుతం హాట్ టాపిక్‌గా మారింది. అయితే దాదాపు 15 ఏళ్ల ఏజ్ గ్యాప్ ఉన్న రషాతో మీకు స్నేహమేంటని కొందరు నెటిజన్స్ ప్రశ్నిస్తున్నారు.

తాజాగా ఓ పాడ్‌కాస్ట్‌లో మాట్లాడిన తమన్నా ఈ విషయంపై స్పందించింది. ఈ మధ్య కాలంలోనే నేను రషా తడానీని కలిసినట్లు తమన్నా చెప్పుకొచ్చింది. ఇద్దరు కలిసి పార్టీలో ఫుల్ ఎంజాయ్ చేశామని.. డ్యాన్స్ కూడా చేసినట్లు తెలిపింది. ఆ తర్వాత నుంచి మేమిద్దరం చాలా సన్నిహితంగా మెలిగినట్లు మిల్కీ బ్యూటీ పేర్కొంది. మా ఇద్దరి మధ్య చాలా ఏజ్ గ్యాప్ ఉంది.. వయసుతో మాకు ఎలాంటి ఇబ్బందిలేదని వెల్లడించింది. ఎందుకంటే మా రిలేషన్‌లో ఇచ్చిపుచ్చుకోవడానికి ఏమీ లేవు.. కేవలం నచ్చిన వారితో కొద్ది సమయం ఎంజాయ్ చేస్తామని అంటోంది తమన్నా. కాగా.. ఇటీవల తమన్నా భాటియా బాలీవుడ్ చిత్రనిర్మాత ప్రగ్యా కపూర్‌తో స్నేహంగా ఉంటున్నారు. ఈ ముగ్గురూ కలిసి ఇటీవల హోలీ పార్టీలో సందడి చేశారు.

## 'గుడ్ బ్యాడ్ అగ్లీ' తెలుగు ట్రైలర్ విడుదల

కోలీవుడ్ స్టార్ హీరో అజిత్ కుమార్ నటించిన 'గుడ్ బ్యాడ్ అగ్లీ' తెలుగు ట్రైలర్ వచ్చేసింది. మైత్రి మేకర్స్ బ్యానర్‌లో వై రవిశంకర్, నవీన్ యేర్నేని ఈ మూవీని నిర్మించారు. ఏప్రిల్ 10న ఈ చిత్రం విడుదల కానుంది. దర్శకుడు అధిక్ రవిచంద్రన్ తెరకెక్కించిన ఈ చిత్రంలో హీరోయిన్‌గా త్రిష నటించారు. ఇప్పటికే 'గుడ్ బ్యాడ్ అగ్లీ' మూవీ తమిళ్ వర్షన్ ట్రైలర్ విడుదలైంది. ఏకంగా 35 మిలియన్లకు పైగా వ్యూస్ సాధించి ట్రెండింగ్‌లో ఉంది. ఫ్యాన్స్‌కు నచ్చే భారీ యాక్షన్ సీన్లు ఈ మూవీలో ఉన్నట్లు తెలుస్తోంది.





## టీ20 క్రికెట్.. తొలి భారత ఆటగాడిగా రికార్డు సృష్టించిన విరాట్ కోహ్లీ..

**స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ మరో భారీ రికార్డును తన పేరిట లిఖించుకున్నాడు.**

స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ మరో భారీ రికార్డును తన పేరిట లిఖించుకున్నాడు. టీ20 క్రికెట్‌లో 13,000 పరుగులు చేసిన తొలి భారత బ్యాటర్‌గా రికార్డుల్లోకెక్కాడు. ఐపీఎల్ (IPL) 18 సీజన్‌లో భాగంగా ముంబయి ఇండియన్స్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (MI vs RCB) మధ్య జరుగుతున్న మ్యాచ్‌లో విరాట్ ఈ ఫీట్ సాధించాడు. ఈ మ్యాచ్‌లో కోహ్లీ (67; 42 బంతుల్లో 8 ఫోర్లు, 2 సిక్స్‌లు) అర్ధ శతకంతో మెరిశాడు. 386 ఇన్నింగ్స్‌ల్లో విరాట్ 13,000 పరుగుల మైలురాయి అందుకున్నాడు. కోహ్లీ కంటే ముందు నలుగురు క్రికెటర్లు టీ20ల్లో 13 వేల రన్స్ పూర్తి చేశారు.

టీ20ల్లో 13,000 పరుగులు చేసిన బ్యాటర్లు
14562 క్రిస్ గేల్ (381 ఇన్నింగ్స్‌లు)
13610 అలెక్స్ హేల్స్ (474 ఇన్నింగ్స్‌లు)
13557 షోయబ్ మాలిక్ (487 ఇన్నింగ్స్‌లు)
13537 కీరన్ పొలార్డ్ (594 ఇన్నింగ్స్‌లు)
13050 విరాట్ కోహ్లీ (386 ఇన్నింగ్స్‌లు)



## దంచికొట్టిన ఆర్సీబీ బ్యాటర్లు.. ముంబయి ముందు భారీ లక్ష్యం

**ఐపీఎల్ 18 సీజన్‌లో భాగంగా ముంబయి ఇండియన్స్‌తో జరుగుతున్న మ్యాచ్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు బ్యాటింగ్ ముగిసింది.**

**ముంబయి** ఐపీఎల్ 18 సీజన్‌లో భాగంగా ముంబయి ఇండియన్స్‌తో జరుగుతున్న మ్యాచ్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు బ్యాటింగ్ ముగిసింది. ఆర్సీబీ నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 221 పరుగులు చేసింది. ఓపెనర్ ఫిల్ సాల్ట్ (4) త్వరగానే నిష్క్రమించినప్పటికీ మరో ఓపెనర్ విరాట్ కోహ్లీ (67; 42 బంతుల్లో 8 ఫోర్లు, 2 సిక్స్‌లు) చెలరేగాడు. రజత్ పటీదార్ (64; 32 బంతుల్లో 5 ఫోర్లు, 4 సిక్స్‌లు) దంచికొట్టాడు. దేవ్‌దత్ పడిక్కల్ (37; 22 బంతుల్లో 2 ఫోర్లు, 3 సిక్స్‌లు) క్రీజులో ఉన్నంతసేపు మెరుపులు మెరిపించాడు. చివర్లో జితేశ్ శర్మ (40*; 19 బంతుల్లో 2 ఫోర్లు, 4 సిక్స్‌లు) విరుచుకుపడ్డాడు. ముంబయి బౌలర్లలో హార్దిక్ పాండ్య 2, ట్రెంట్ బౌల్ట్ 2, విఘ్నేశ్ పుతుర్ ఒక వికెట్ పడగొట్టారు.

టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన ఆర్సీబీ ఇన్నింగ్స్ తొలి ఓవర్‌లోనే వికెట్ కోల్పోయింది. ఫిల్ సాల్ట్‌ను ట్రెంట్ బౌల్ట్ క్లీన్‌బౌల్డ్ చేశాడు. తర్వాత క్రీజులోకి వచ్చిన పడిక్కల్ దూకుడుగా ఆడాడు. బౌల్ట్ బౌలింగ్‌లో సిక్స్ కొట్టిన అతను.. దీపక్ చాహర్ వేసిన ఆరో ఓవర్‌లో 6,6,4 రాబట్టాడు. మరోవైపు, కోహ్లీ కూడా చెలరేగాడు. బుమ్రా బౌలింగ్‌లో విరాట్ ఓ సిక్స్ బాదాడు. విఘ్నేశ్ వేసిన 9వ ఓవర్‌లో కోహ్లీ సిక్స్ కొట్టి హాఫ్ సెంచరీ (29 బంతుల్లో) అందుకోగా.. అదే ఓవర్‌లో పడిక్కల్ ఔటయ్యాడు. దీంతో 91 పరుగుల భాగస్వామ్యానికి (52 బంతుల్లో) తెరపడింది. అనంతరం వచ్చిన పటీదార్ శాంట్నర్ బౌలింగ్‌లో రెండు భారీ సిక్స్‌లు కొట్టాడు. హార్దిక్ వేసిన 15 ఓవర్లో కోహ్లీ, లివింగ్‌స్టన్ (0) ఔటయ్యారు. మరోవైపు, పటీదార్ దూకుడు కొనసాగించాడు. హార్దిక్ వేసిన 17 ఓవర్‌లో వరుసగా 6, 6, 4 బాదేశాడు. ఈ ఓవర్‌లో మొత్తం 23 రన్స్ వచ్చాయి. మరో ఎండ్‌లో జితేశ్ శర్మ కూడా చెలరేగాడు. బౌల్ట్ వేసిన 19 ఓవర్‌లో రెండు సిక్స్‌లు బాదాడు. అదే ఓవర్‌లో చివరి బంతికి పటీదార్.. రికెల్‌టన్‌కు క్యాచ్ ఇచ్చి పెవిలియన్ చేరాడు. బుమ్రా వేసిన చివరి ఓవర్లో 8 రన్స్ వచ్చాయి.

# తిలక్, హార్దిక్ చెలరేగినా.. చివర్లో తడబడ్డ ముంబయి..

**ముంబయి ఇండియన్స్‌తో జరిగిన ఉత్కంఠ పోరులో ఆర్సీబీ 12 పరుగుల తేడాతో విజయం సాధించింది.**

**ముంబయి:** ఐపీఎల్ 18లో భాగంగా ముంబయి ఇండియన్స్‌తో జరిగిన ఉత్కంఠ పోరులో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు 12 పరుగుల తేడాతో విజయం సాధించింది. మొదట బెంగళూరు నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 221 పరుగులు చేసింది. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన ముంబయి 20 ఓవర్లలో 9 వికెట్లు కోల్పోయి 209 పరుగులకు పరిమితం అయింది. ఆ జట్టులో తిలక్ వర్మ (56; 29 బంతుల్లో 4 ఫోర్లు, 4 సిక్స్‌లు), హార్దిక్ పాండ్య (42; 15 బంతుల్లో 3 ఫోర్లు, 4 సిక్స్‌లు) చెలరేగినప్పటికీ కీలక సమయంలో ఔట్ కావడంతో ముంబయి చివర్లో తడబడింది. సూర్య కుమార్ యాదవ్ (28; 26 బంతుల్లో 5 ఫోర్లు), విల్ జాక్స్ (22; 18 బంతుల్లో), రోహిత్ శర్మ (17; 9 బంతుల్లో 2 ఫోర్లు, 1 సిక్స్), రికెల్‌టన్ (17) పరుగులు చేశారు. ఆర్సీబీ బౌలర్లలో కృనాల్ పాండ్య 4, యశ్ దయాళ్ 2, జోష్ హేజిల్‌వుడ్ 2, భువనేశ్వర్ కుమార్ ఒక వికెట్ తీశారు.

**దంచికొట్టిన కోహ్లీ, పటీదార్..**
తొలుత బ్యాటింగ్ చేసిన ఆర్సీబీ నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 221 పరుగులు చేసింది. విరాట్ కోహ్లీ (67; 42 బంతుల్లో 8 ఫోర్లు, 2 సిక్స్‌లు), రజత్ పటీదార్ (64; 32 బంతుల్లో 5 ఫోర్లు, 4 సిక్స్‌లు) దంచికొట్టారు. దేవ్‌దత్ పడిక్కల్ (37; 22 బంతుల్లో 2 ఫోర్లు, 3 సిక్స్‌లు) క్రీజులో ఉన్నంతసేపు మెరుపులు మెరిపించాడు. చివర్లో జితేశ్ శర్మ (40*; 19 బంతుల్లో 2 ఫోర్లు, 4 సిక్స్‌లు) విరుచుకుపడ్డాడు. ముంబయి బౌలర్లలో హార్దిక్ పాండ్య 2, ట్రెంట్ బౌల్ట్ 2, విఘ్నేశ్ పుతుర్ ఒక వికెట్ పడగొట్టారు.





## ఆర్సీబీ విజయం

ఆర్సీబీకి తొలి ఓవర్‌లోనే షాక్ తగిలింది. ఫిల్ సాల్ట్‌ను ట్రెంట్ బౌల్ట్ క్లీన్‌బౌల్డ్ చేశాడు. తర్వాత క్రీజులోకి వచ్చిన దేవ్‌దత్ పడిక్కల్ దూకుడుగా ఆడాడు. బౌల్ట్ బౌలింగ్‌లో సిక్స్ కొట్టిన అతను.. దీపక్ చాహర్ వేసిన ఆరో ఓవర్‌లో 6,6,4 రాబట్టాడు. మరోవైపు, కోహ్లీ కూడా చెలరేగాడు. బుమ్రా బౌలింగ్‌లో విరాట్ ఓ సిక్స్ బాదాడు. విఘ్నేశ్ వేసిన 9వ ఓవర్‌లో కోహ్లీ సిక్స్ కొట్టి హాఫ్ సెంచరీ (29 బంతుల్లో) అందుకోగా.. అదే ఓవర్‌లో పడిక్కల్ ఔటయ్యాడు. దీంతో 91 పరుగుల భాగస్వామ్యానికి (52 బంతుల్లో) తెరపడింది. అనంతరం వచ్చిన పటీదార్ శాంట్నర్ బౌలింగ్‌లో రెండు భారీ సిక్స్‌లు కొట్టాడు. హార్దిక్ వేసిన 15 ఓవర్లో కోహ్లీ, లివింగ్‌స్టన్ (0) ఔటయ్యారు. మరోవైపు, పటీదార్ దూకుడు కొనసాగించాడు. హార్దిక్ వేసిన 17 ఓవర్‌లో వరుసగా 6, 6, 4 బాదేశాడు. ఈ ఓవర్‌లో మొత్తం 23 రన్స్ వచ్చాయి. మరో ఎండ్‌లో జితేశ్ శర్మ కూడా చెలరేగాడు. బౌల్ట్ వేసిన 19 ఓవర్‌లో రెండు సిక్స్‌లు బాదాడు. అదే ఓవర్‌లో చివరి బంతికి పటీదార్.. రికెల్‌టన్‌కు క్యాచ్ ఇచ్చి పెవిలియన్ చేరాడు. బుమ్రా వేసిన చివరి ఓవర్లో 8 రన్స్ వచ్చాయి.



# ఈసీబీ ఆ ఆఫర్ ఇస్తే తిరస్కరించండి.. భారత క్రికెటర్లకు గావస్కర్ సూచన

**పటౌడీ ట్రోఫీ కి రిటైర్మెంట్ ఇవ్వాలని ఇంగ్లాండ్ క్రికెట్ బోర్డు, బీసీసీఐ యోచిస్తున్నాయని వార్తలు వస్తోన్న విషయం తెలిసిందే. దీనిపై తాజాగా భారత మాజీ కెప్టెన్ సునీల్ గావస్కర్ అసంతృప్తి వ్యక్తం చేశాడు.**

భారత మాజీ కెప్టెన్ మన్సూర్ అలీఖాన్ పటౌడీకి గుర్తుగా ఇచ్చే పటౌడీ ట్రోఫీ కి రిటైర్మెంట్ ఇవ్వాలని ఇంగ్లాండ్ క్రికెట్ బోర్డు యోచిస్తున్నట్లు ఇటీవల వార్తలు వచ్చిన విషయం తెలిసిందే. ఇంగ్లాండ్ వేదికగా భారత్, ఇంగ్లాండ్ మధ్య జరిగే టెస్టు సిరీస్ విజేతకు ఈ ట్రోఫీని ఇస్తుంటారు. జూన్‌జులైలో జరిగే ఐదు టెస్టుల సిరీస్ నుంచే ఈసీబీ తన నిర్ణయాన్ని అమలు చేయనున్నట్లు తెలుస్తోంది. పటౌడీ ట్రోఫీని రిటైర్ చేయడానికి కచ్చితమైన కారణం తెలియదు. అయితే, ఇకపై రెండు దేశాలకు చెందిన వేరే దిగ్గజాల పేరుతో ట్రోఫీ ఇచ్చే అవకాశముంది. ఈ అంశంపై భారత మాజీ కెప్టెన్ సునీల్ గావస్కర్ తాజాగా స్పందించాడు. పటౌడీ ట్రోఫీకి రిటైర్మెంట్ ఇవ్వాలని ఈసీబీ యోచిస్తుండటంపై అసంతృప్తి వ్యక్తం చేశాడు. ఈ క్రమంలో భారత దిగ్గజ ఆటగాళ్లందరికీ ఓ విజ్ఞప్తి చేశాడు.

'పటౌడీ ట్రోఫీకి రిటైర్మెంట్ ఇవ్వాలని ఇంగ్లాండ్ క్రికెట్ బోర్డు యోచిస్తోందని ఇటీవల వచ్చిన వార్తలు కలవరపెడుతున్నాయి. ఏదైనా ట్రోఫీకి వ్యక్తుల పేర్లు పెట్టిన తర్వాత రిటైర్మెంట్ ఇవ్వడం గురించి మొదటిసారి వింటున్నా. ఈ నిర్ణయం పూర్తిగా ఈసీబీదే అయినప్పటికీ బీసీసీఐకి సమాచారం ఉండొచ్చు. ఇది భారత్, ఇంగ్లాండ్ క్రికెట్‌కు పటౌడీలు అందించిన సహకారం విషయంలో నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తోంది. ఇటీవల రిటైర్ అయిన దిగ్గజ ఆటగాళ్ల పేర్లతో కొత్త ట్రోఫీ ఉండవచ్చు. ఒకవేళ ఏ భారత ఆటగాడినైనా ఈసీబీ సంప్రదించినట్లయితే అతను మర్యాదపూర్వకంగా తిరస్కరిస్తాడని ఆశిస్తున్నా. ఇలా చేయడం వల్ల పటౌడీలను గౌరవించినట్లవుతుంది. అంతేకాదు మరణించిన తర్వాత తనకు ఇలాంటి పరిస్థితి ఎదురవకుండా జాగ్రత్త పడొచ్చు' అని గావస్కర్ వివరించాడు.

భారత మాజీ కెప్టెన్ మన్సూర్ అలీఖాన్ పటౌడీ 1961 నుంచి 1975 వరకు 46 టెస్టులు ఆడారు. 2011లో కన్నుమూశారు. 2007 నుంచి ఇంగ్లాండ్‌లో భారత్, ఇంగ్లాండ్ మధ్య జరిగిన టెస్టు సిరీస్‌ను పటౌడీ పేరుతో పిలుస్తున్నారు.




# నూర్‌అహ్మద్‌పై తీవ్ర వ్యాఖ్యలు.. అశ్విన్ యూట్యూబ్ ఛానల్ వివరణ ఇదే

**నూర్ అహ్మద్‌పై చేసిన విమర్శలపై అశ్విన్ యూట్యూబ్ ఛానల్ వివరణ ఇచ్చింది.**

ఈ ఐపీఎల్ సీజన్‌లో ఎన్నో అంచనాలతో వచ్చిన చెన్నై సూపర్ కింగ్స్ పేలవ ప్రదర్శనతో నిరాశపరుస్తోంది. ఇప్పటి వరకూ ఆడిన నాలుగింట్లో మూడు ఓడింది. ఇక జట్టు తరఫున కీలక బ్యాటర్లు పెద్దగా ప్రభావం చూపించడం లేదు. ఆ జట్టు తరఫున ఆకట్టుకుంటుంది మాత్రం స్పిన్నర్ నూర్ అహ్మదే. ఇప్పటి వరకూ ఆడిన నాలుగు మ్యాచ్‌ల్లో 10 వికెట్లు తీసి పర్పుల్ క్యాప్ రేసులో ముందున్నాడు. అయితే.. అతడిపై సొంత జట్టు ఆటగాడికి చెందిన యూట్యూబ్ ఛానల్ విమర్శలు చేసి వివాదంలో చిక్కుకుంది.

ఈ నెల 5న దిల్లీపై జరిగిన మ్యాచ్‌లో చెన్నై ఓడిపోయింది. ఈ సందర్భంగా రవిచంద్రన్ అశ్విన్ యూట్యూబ్ ఛానల్‌లో ఒక ప్యానలిస్టు మాట్లాడుతూ.. నూర్‌పై నోరుపారేసుకున్నాడు. అతడిని మెగా వేలంలో చెన్నై కొనుగోలు చేసి ఉండాల్సింది



కాదని తీవ్ర వ్యాఖ్యలు చేశాడు. దీనిపై తీవ్ర విమర్శలు రావడంతో అశ్విన్ ఛానల్ వివరణ ఇచ్చుకోవాల్సి వచ్చింది. చెన్నై మ్యాచ్‌ల కవరేజీకి దూరంగా ఉంటున్నట్లు ప్రకటించింది. ''గత వారం రోజులుగా ఈ ఫోరమ్‌లో జరిగిన చర్చలను దృష్టిలో ఉంచుకుని.. ఈ సీజన్‌లో మిగతా సీఎస్కే మ్యాచ్‌ల కవరేజ్‌కు దూరంగా ఉండాలని నిర్ణయం తీసుకున్నాం.ఈ ఛానల్‌లో అతిథులు వ్యక్తపరిచిన అభిప్రాయాలకు అశ్విన్‌కు ఎలాంటి సంబంధం లేదు'' అని ఆ ఛానల్ అడ్మిన్ వెల్లడించాడు.

అంతకుముందు ఇదే విషయంపై చెన్నై కోచ్ స్టీఫెన్ ఫ్లెమింగ్ మాట్లాడుతూ.. ''అతడికి ఒక ఛానల్ ఉందన్న విషయం నాకు తెలియదు. వాటిని నేను అనుసరించను'' అంటూ వ్యాఖ్యానించాడు. ఇక వరుసగా మూడు మ్యాచ్‌లు ఓడిన చెన్నై.. తన తదుపరి పోరులో ఈ నెల 8న పంజాబ్‌తో ఆడేందుకు సిద్ధమవుతోంది.